


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం | 10 జూన్ 2025

పేజీలు 8


## బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీల అభ్యున్నతికి

# చంద్రబాబు శ్రమిస్తున్నారు

- మాటలు కాదు.. చేతల్లో చూపించగలిగే నిబద్ధత ఉన్న వ్యక్తి మల్లయ్య
- ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి
- చంద్రబాబు బ్రాండ్‌తో రాష్ట్రానికి పెట్టుబడులొచ్చినట్లు.. బీవీ బ్రాండ్‌తో టెక్స్ టైల్స్ పార్క్ వచ్చింది
- తండ్రి బీవీ మోహన్ రెడ్డిలాగా తనయుడు జయనాగేశ్వరరెడ్డి కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు
- బీవీని ప్రశంసలతో ముంచెత్తిన కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి పలువురు నేతలు
- వేడుకగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఆనాడు అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల కోసమే తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ఆయన స్ఫూర్తితో టీడీపీ పార్టీని 40 ఏళ్లకు పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు నాయుడు ఎంతగానో శ్రమిస్తున్నారు' అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి స్పష్టంచేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కా రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జ్ రేఖాగౌడ్, డిసీయంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, బీజేపీ నరసింహులు సమక్షంలో ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం వేడుకగా జరిగింది.

మిగతా 2లో



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ



ప్రారంభోత్సవంలో భాగంగా రిబ్బన్ కట్ చేస్తున్న మంత్రులు

**మహానంది/నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధిలో భాగంగా నవనందుల కోట మహానందీశ్వర స్వామి కొలువై ఉన్న మహానందిలో కొన్ని కోట్ల అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం భక్తుల్లో హర్షం వ్యక్తమవుతున్నది. రాష్ట్రంలోని ఆలయాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేయడమే దేవాదాయ శాఖ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర

మిగతా 2లో



భూమిపూజ చేస్తున్న దృశ్యం

## నవనందుల కోట మహానందీశుని ఇలాఖాలో

# అభివృద్ధి పనులకు శ్రీకారం

- ఎట్టకేలకు మహానంది అభివృద్ధి పై హర్షం
- చారిత్రాత్మక ఆలయాల కట్టడాలను కాపాడుకుందాం
- సామాన్య భక్తులకు పెద్దపీట
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి



అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చే సిన దేవాదాయ శాఖ మంత్రి ఆనంనారాయణరెడ్డి, మంత్రి ఎన్ఎండి ఫరూక్‌లు

# పట్టుదల ,కృషితో ఉన్నత స్థానాలను అధిరోహించండి

- రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్
- విద్యార్థుల ప్రతిభకు ఉత్తమ పురస్కారాలు
- 182 మంది పది,35 మంది ఇంటర్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ప్రతిబకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డులను ప్రకటించిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం చాబోలు రోడ్డులోని ఎఎస్ఆర్ కల్యాణ మండపంలో పదవ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో

మిగతా 2లో



విద్యార్థినులకు ప్రతిభా పురస్కారం అందజేస్తున్న మంత్రి ఫరూక్

# విద్యార్థులు గేమ్ చేంజర్స్

- భిన్నమైన ఆలోచనలతో విద్యార్థులు విజయాలు సాధించాలి
- టెక్నాలజీని వినియోగించుకొని లక్ష్యాలను చేరుకోవాలి
- రాష్ట్ర పరిశ్రమలు,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు గేమ్ చేంజర్స్ అని, విద్యార్థులు భిన్నమైన ఆలోచనలతో విజయాలు సాధించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం పెద్దపాడు రోడ్డులోని పుష్పరాజ్ ఫంక్షన్ హాల్‌లో 10వ తరగతి, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పది, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సహించేందుకు ప్రతిభా పురస్కారం అవార్డుతో పాటు రూ. 20వేలు, సర్టిఫికేట్ అందచేయడం చాలా గొప్ప విషయమన్నారు. ఇలాంటి వినూత్నమైన ఆలోచనలను అమలు చేసి

మిగతా 7లో



చెక్కును అందచేస్తున్న మంత్రి, ఇంచార్జ్ కలెక్టర్, ఎమ్మెల్యే

# అభంశుభం తెలియని చిన్నారులు అనాధలాయేనే..!!

**నిప్పంటించుకుని వివాహిత మృతి**
**అనాధలైన ఇద్దరు ఆడపిల్లలు**
**ఇటీవలనే భర్త అనారోగ్యంతో మృతి**
**ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకున్న సంఘటన..**



తల్లిదండ్రులను కొల్పోయి అనాధలైన చిన్నారులు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** సంపాదన సంపాదించే ఇంటి పెద్ద దిక్కు భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో మనస్థాపానికి గురై భార్యమృతి చెందగా ఇద్దరు అభంశుభం తెలియని చిన్నారులు అనాధలు అయిన సంఘటన చాగలమర్రి మండలంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే..మండల కేంద్రమైన చాగల మర్రిలోని న్యూ బిల్డింగ్స్ కాలనీలోని రోసిరెడ్డి రైస్ మిల్ వీధిలో నివాసం ఉంటున్న పవన్ కుమార్ (40) నిత్యావసర వస్తువుల ఏజెన్సీ నిర్వహిస్తు 40 రోజుల క్రితం

మిగతా 2లో

సూర్య



# నవనందుల కోట మహానందీశుని ఇలాఖో అభివృద్ధి పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి అన్నారు. సోమవారం శ్రీశైలం నియోజకవర్గంలోని కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, భూమి పూజ కార్యక్రమాలు స్థానిక ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్‌లకు దేవస్థానం ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, వేద పండితుడు రవిశంకర్ అవధాని బృందం ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. మొదట స్వామివారి దర్శనం అనంతరం వేద పండితుల చేతుల మీదుగా మంత్రులకు వేదాశీర్వచనాలు అందించారు. ఆలయం పరిసరాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను దేవాదాయ శాఖమంత్రి ఆనం సమీక్షించారు రూ.10 కోట్లతో నిర్మించనున్న దేవాదాయ శాఖ 50వసతి గృహాల సముదాయానికి భూమిపూజ భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం మంజూరు చేసిన రూ.3.60కోట్లతో మొదటి దశ రూ.1.60కోట్లతో నిర్మించిన డార్మెటరిని, మిగిలిన రూ.2కోట్లతో డార్మెటరి పైన వసతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన, తమ్మడపల్లి గ్రామ ంలో మహానందీశ్వరస్వామి దేవస్థానం దత్తత తీసుకున కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.కోటి రూపాయలతో పునః నిర్మాణ పనులకు భూమిపూజ, రూ.75లక్షలతో ఏర్పాటు చేసిన స్టెయిన్ లెస్ స్టీల్ క్యూలైన్ పనులను ప్రారంభించారు. రుద్ర గుండ పుష్కరిణి పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు.



మంత్రులను, ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ ఈఓ, వేద పండితులు

ఈసందర్భంగా మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని పరమపవిత్రమైన నవనందుల్లో ప్రధానమైన మహానందిలోని నందీశ్వరాలయం ఒకటి. నేడు ఆలయ ప్రాంగణంలో స్వామివారిని దర్శించుకుని ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది. సహచర మంత్రి ఫరూక్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డితో కలిసి స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. మహానందీశ్వరాలయంలో స్వయంభు నందీశ్వరుడు ఇక్కడ ఏర్పడడానికి గల కారణం ఆవుల మందలోని గోవులు ఒక పుట్టదగ్గరకు వచ్చి ఆ పుట్టలో పాలు పోస్తున్న సమయంలో అది చూసిన ఆవుల కాపరి ఆవును మందలించడంతో ఒక్కసారి బెదిరిన ఆవు పుట్టను తట్టడంతో అక్కడ నందీశ్వరుడు ప్రత్యక్షమవడంతో ఇది నందీశ్వరాలయంగా మహానందిగా ఉద్భవించింది. ఇది శతాబ్దాల కాలం నుంచి లక్షలాది మంది శైవ భక్తుల రాకతో ఇది ప్రముఖ క్షేత్రంగా విరాజిల్లుతుంది. నేను అయిదు దశాబ్దాల క్రితం సందర్శించడం జరిగింది. ఇప్పుడు ఈ క్షేత్రాన్ని దర్శించడంతో పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. దేవాదాయశాఖ మంత్రి హోదాలో నేడు ఈదేవాలయం దర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రముఖ శైవ క్షేత్రాలను త్వరలోనే దర్శించడం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయశాఖను ఘనంగా నిర్వహిస్తున్నాం. ప్రతి ఆలయంలోకి వచ్చే భక్తులకు మా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. త్వరలో అన్ని ప్రముఖ దేవాలయంలో అన్నదానం ఏర్పాట్లకు ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. దేవాదాయశాఖ ఉన్నటువంటి అర్చకులు దగ్గర నుంచి ప్రతి ఉద్యోగస్తునికి ఇచ్చే జీతాలు రాష్ట్ర ఖజానా నుంచి ఇవ్వడం లేదు మొత్తం డబ్బు భక్తులు ఇచ్చే హుండీ కానుకలు, స్వామివారి నిధుల నుంచి మాత్రం ఇస్తున్నాను. కాబట్టి ప్రతి రూపాయి చాలా బాధ్యతాయుతంగా ఉపయోగించడం జరుగుతుంది. నంద్యాల జిల్లాలో ఉన్న అన్ని ఆలయాలు ప్రముఖమైన ఆలయాల్లో రాతి కట్టడాలు ఉండేలాగా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి దృష్టిలో కూడా ఈ విషయాన్ని పెట్టి చారిత్రాత్మక కట్టడాలు ఆధ్యాతిమకత దెబ్బతినకుండా చూస్తాం. ఇప్పటికే చారిత్రాత్మక కట్టడాలు సంపదను కాపాడుకొనేందుకు వందల సంవత్సరాలు చెక్కుచెదర కుండా ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌తో మమేకమై శ్రీకాళ హస్తి, విజయవాడలోని కనకదుర్గ అమ్మవారి ఆలయం, సింహాచల ఆలయం అభివృద్ధి పనులు పూర్తిచేస్తాం. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. పట్టణ ప్రాంతాల్లో దేవాదాయశాఖకు సంబంధించిన ఆస్తులు ఉంటే వాటిని పక్కా లీజులు ద్వారా ఓపెన్ ఆప్షన్ మార్గంలో లీజుకు ఇస్తామే తప్ప అమ్మకాలు ముమ్మాటికి లేవు. ఆస్తులు అన్ని దేవుడి పేరు పైనే ఉంటాయి. జిల్లా కలెక్టర్ సమక్షంలో ఒక కమిటీ ఉంటుంది. కలెక్టర్ చైర్మన్‌గా ఒక కమిటీ ఉంది. ప్రతినెలకు ఒకసారి జిల్లా కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో దేవాదాయ అధికారులతో సమావేశం పెట్టాల్సి ఉంటుంది. భవిష్యత్తులో మహానంది ఆలయాన్ని పునరుద్ధరణ చేసేందుకు సంప్రదింపులు చేస్తాం. నంద్యాల జిల్లాకు సంబధించి దేవాదాయశాఖ దగ్గర మొత్తం 200ఆలయాలు రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయి. సిక్స్ ఏ, సిక్స్ బి, సి, డి కింద ఏడు కోట్ల 34 లక్షలు నిధులు మంజూరు చేస్తామన్నారు. వేద పండితులకు సంభావన కింద రూ.3వేలు ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్నికల హామీల్లో తెలిపిన విధంగా అర్చకుల వేతనాలు పెంచాం. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మహానందీశ్వరస్వామి ఆశీస్సులతోనే నేనింత స్థాయికి ఎదిగానన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా మహానంది మండల ప్రజలతో ఎంతో అనుబంధం కలిగి ఉన్నాని, మహానంది మండల అభివృద్ధికి, క్షేత్రం అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. మహానంది క్షేత్రాన్ని ఆదర్శంతంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖ ర్‌రెడ్డి ఎంతో కృషి చేస్తాన్నారన్నారు. బుడ్డా రాజశేఖ ర్‌రెడ్డి మాట్లాడుతూ మహానంది క్షేత్రాన్ని రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల అభివృద్ధికి ధీటుగా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతామన్నారు. క్షేత్ర అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేయాలని మంత్రి ఆనం నారాయణరెడ్డిని కోరారు. నిధుల మంజూరులో ఖచ్చితంగా ప్రధాన్యత కల్పిస్తామని మంత్రి హామీనిచ్చారు.

**NANDYAL MUNICIPALITY**

e-procurement Tender Notice No.06/2025-26/E1, Dt :09.06.2025

ప్రభుత్వ నిధులతో రూ.160.00 లక్షలతో 4 పనులకు అర్హులైన కాంట్రాక్టర్ల నుంచి టెండర్లు స్వీకరించబడును. వివరాలకు e-procurement.gov.in నుండి పొందగలరు.

కమీషనరు,
నంద్యాల పురపాలకసంఘం.

## నేడే యాగంటిపల్లె పెద్దమ్మజాతర

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:** బనగానపల్లె మండల పరిధిలోని యాగంటిపల్లె గ్రామంలో నేడు, రేపు గ్రామ దేవత పెద్దమ్మ తల్లి జాతరను నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలో గత41 సంవత్సరాల క్రితం జాతర జరగగా మళ్లీ నేడు జరుగుతున్నందున గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆర్.డబ్ల్యు.ఎస్ ఎ.ఈ సాయికృష్ణ, పంచాయితీ కార్యదర్శి మహేశ్వరయ్య, ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# పట్టుదల, కృషితో ఉన్నత స్థానాలను అధిరోహించండి

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లాస్థాయి షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డుల పురస్కారం-2025 కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, ఎంపిపి ప్రభాకర్‌రెడ్డి, నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ప్రేమాంత్‌కుమార్, జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రెడ్డి, జిల్లా అధికారులు, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ పది, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ అవార్డు-2025 పేరిట సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతి అవార్డు గ్రహీతకు పతకం, రూ.20వేలు నగదు, అప్రిసియేషన్ సర్టిఫికెట్‌తో సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.విద్యలో నాణ్యత, నైపుణ్యాలను ప్రోత్సహించే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా 182 మంది టెన్త్, ప్రభుత్వ, ప్రైవేట్ మేనేజ్‌మెంట్ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ, హెచ్ ఈసీ, సీఈసీ, ఎంఈసీ, ఒకేషనల్ విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించిన 35 మంది ఇంటర్ విద్యార్థులకు షైనింగ్‌స్టార్స్ అవార్డులు ప్రధానం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులనే భేదభావం లేకుండా పది, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మంచి మార్కులు సాధించిన వారిని ప్రోత్సహించడం జరిగిందన్నారు. పదిలో జిల్లాలో 82శాతం ఉత్తీర్ణత సాధించడం ద్వారా రాయలసీమ జిల్లాల్లో నంద్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో సాంకేతికతను పెంచడానికి నాక్ విద్యావిధానాన్ని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి హయాంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఆలోచనల మేరకు పది, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించేందుకు ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున షైనింగ్ స్టార్స్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు.రాష్ట్రప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేయడమే కాకుండా ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలలనే తారతమ్యం లేకుండా కేవలం ప్రతిభనే కొలమానంగా తీసుకుంటూ విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో విద్యార్థినిల ఉత్తీర్ణత 60 శాతం పైగా ఉందని మరింత పెంచేందుకు కూడా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీల అభ్యున్నతికి చంద్రబాబు శ్రమిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సభనుద్దేశించి ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా కురువ మల్లయ్య, వైస్ ఛైర్మన్‌గా బోయ అంజితో పాటు సభ్యులుగా బండారి లక్ష్మి, బోయ ప్రభాకర్, బోయ రామచంద్రమ్మ, జగతపు అబ్రహం, కవిత, మద్రి దుబ్బన్న, నాగలదిన్నె కరణం సుధీర్, సూగురు షహీన్, తెలుగు శశికళ, బోయ వెంకటేశ్వరమ్మ, ఫక్రుద్దీన్, జయలక్ష్మి, కమ్మరి వెంకటేశ్ ఆచారిలు నూతన పాలక వర్గ సభ్యులుగా ఈరోజు ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో సంతోషించిదగ్గ విషయమన్నారు. అమరావతి రాజధాని ప్రాంత మహిళలను అసభ్య పదజాలంతో అవమానపరిచే విధంగా సాక్షి ఛానెల్ లో వైసీపీ వారు దుర్మార్గంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇలా మాట్లాడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుందామంటే ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందంటూ వైసీపీ పార్టీ దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, ఐటీ మంత్రి నారా లోకేశ్ ల సారథ్యంలో సంక్షేమం అభివృద్ధి దిశగా రాష్టంలో పరిపాలన కొనసాగుతుందన్నారు. గత ఎన్నికల ముందు ఎమ్మెల్యే



నూతన పాలకవర్గం సభ్యులతో ఎమ్మెల్యే బీవీ

టికెట్(సీటు) రాదు అంటూ తనపై అవమానకరంగా ప్రచారం చేసినోళ్లు మల్లయ్యపై కూడా ఇలాంటి ప్రచారమే చేశారన్నారు. చైర్మన్ పదవికి కోటిన్నర, రెండు కోట్లు తీసుకున్నారంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాలను బీవీ కొట్టి పారేశారు.పార్టీకి ఎవరు ఏం చేశారో ఐవీఆర్ ద్వారా ప్రతి పదవిని క్షేత్రస్థాయిలో సునిశితంగా పరిశీలించిన తర్వాతనే సీఎం చంద్రబాబు, లోకేశ్ లు సమర్ధతను బట్టి కురువ మల్లయ్య, బోయ అంజిలకు అవకాశంకల్పించినట్లు వెల్లడించారు. మాట్లాడటానికి రాదు.. ఒట్టి అమాయకుడు ఆచైర్మన్‌పదవికేం న్యాయం చేస్తాడు అని అంటున్నారు. మాటలు కాదు చేతల్లో చూపించాలనుకునే ఎంతో నిబద్ధత గల వ్యక్తి మల్ల య్యని పేర్కొన్నారు. ఈయనహయాంలో ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డు మరింత అభివృద్ధిపథంలో పయనిస్తుందని ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే బీవీ శుభాభినందనలు తెలిపారు. సభలో పలువురు నేతలు ప్రసంగించి ఎమ్మెల్యే బీవీపై ప్రశంసల వర్షం కురిపించారు. టీడీపీలో కురువలకు ప్రత్యేక గుర్తింపునిచ్చిన ఏకైక పార్టీ టీడీపీనే అని కురువ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దేవేంద్రప్ప అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం చైర్మన్ పదవి మల్లయ్యకు ఇచ్చి బీవీ మాట నిలబెట్టుకున్నారని తెలిపారు.వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ కప్పట్రాల బొజ్జమ్మ మాట్లాడుతూ బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే, కార్పొరేషన్ చైర్మన్ పదవులి చ్చి సీఎం చంద్రబాబు ఆదరించినట్లే ఎమ్మెల్యే బీవీ కూడా కురువ మల్లయ్యకు అలాగే ఇతర కులాలకు పదువులిచ్చి ఆదరిస్తున్నారని తెలిపారు. మంత్రాలయం టిడిపి ఇంచార్జ రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ దివంగత మాజీమంత్రి బివి మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల మీద ఎంతో ప్రేమ ఆప్యాయతచూపించే గొప్పవ్యక్తని కొనియాడారు. అదే బాటలో ఆయన తనయుడు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి కులానికి రెడ్డినైనా కూడా బలహీనవర్గాలను ఎంతగానో ఆదరిస్తున్నారని చెప్పారు. బీవీ కుటుంబంతో ఆనాటి నుంచి తమ కుటుంబానికి ఎంతో సాన్నిహిత్యం ఉందని గుర్తు చేశారు. అనంతరం కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి మాట్లాడుతూ పదవులు అనేవి కొందరికే కాదు అందరికీ అంటూ సామాజిక న్యాయం చేసి ఎమ్మెల్యే బీవీ మరోమారు నిరూపించుకున్నారని స్పష్టం చేశారు. ఆదోని మార్కెట్ తర్వాత ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు ఎంతో పేరు గాంచిందన్నారు. అలాంటి మార్కెట్ యార్డుకు చైర్మన్‌గా మంచి రైతు మల్లయ్యను నియమించడం శుభసూచకమన్నారు. ఆనాడు వైఎస్ జగన్ రాష్టంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. కేవలం బటన్ నొక్కడం తప్ప ఆయన చేసిందేమీ లేదన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్ వాల్యూతో రాష్ట్రానికి పెట్టుబ డులు వచ్చినట్లు, అదే బీవీ బ్రాండ్ వాల్యూతో ఎమ్మిగ నూరుకు టెక్స్‌టైల్ పార్క్ పరిశ్రమ రావడం హర్షించ దగ్గ విషయమన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తయితే రైతులకు ఇక ఎలాంటి ఇబ్బందులు ఉండవు. బీవీ మోహన్ రెడ్డి ప్రతి ఊరును ప్రతి వీధిని అభివృద్ధి చేసినట్లే ఆయన తనయుడు జయనాగేశ్వరరెడ్డి కూడా ఎమ్మిగనూరును అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నారని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టీడీపీశ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# జిల్లా సమగ్రాభివృద్ధి కోసం జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ అమలు

**– మంత్రి టీజీ భరత్**



జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి,జెసి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లా సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోందని, అలాగే అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేయడం జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సోమవారం సచివాలయం నుండి సిఎం చంద్రబాబునాయుడు 26జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలను 175నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలను వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి టీజీ భరత్, జాయింట్ కలెక్టర్ డా.బి నవ్యలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని సిపిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని మంత్రి ఫిజికల్‌గా ప్రారంభించారు. స్వర్ణాంధ్ర-2047విజన్ ప్లాన్ అమలులో భాగంగా ఈ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల చట్టాలను పునరుద్ధరించాలి

**– జర్నలిస్టులకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలి**

**– ఏపిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ధర్నా**




ధర్నా చేస్తున్న ఏపిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం 44కార్మిక చట్టాలు రద్దు చేసిన చట్టాల్లో జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలు వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955, వేతనాల చెల్లింపు చట్టం 1958రద్దు మానుకోవాలని ఏపిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, కెబి శ్రీనివాసులు, జిల్లా కన్వీనర్ నాగేంద్ర, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు హుస్సేన్, సీనియర్ జర్నలిస్ట్ సత్య నారాయణ గుప్తా, వీడియో జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు హుస్సేన్‌లు డిమాండ్ చేశారు. సోమవారం నల్లబ్యాడ్జీలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ జర్నలిస్ట్ చట్టాలు రద్దు చేయడం మానుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. జర్నలిస్టులకు జరుగుతున్న దాడులకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలని పలుమార్లు కోరుతున్నా నేటికి వాటి ఊసు లేదన్నారు. కానీ ఉన్నటువంటి చట్టాలను రద్దు పరచడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి సరైంది కాదన్నారు. ఇప్పటికైనా కార్మికులను ఆదుకోవాలని, జర్నలిస్టు చట్టాలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు సునీల్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి ఎర్రమల, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు, సీనియర్ నాయకులు రాజశేఖర్ నాయుడు, నగర ఉపాధ్యక్షుడు బాబు, నాయకులు చెన్నయ్య, అనిల్, మురళీ, చంద్రశేఖర్, లక్ష్మయ్య, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# చదువులో కృషి, పట్టుదల ఉంటే విజయాలు సాధించవచ్చు



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విద్యార్థులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** చదువులో కృషి, పట్టుదల ఉంటే విద్యార్థులు విజయాలు సాధించవచ్చునని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ మూర్తి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు టీఆర్ జగదీష్, కె రవితేజలు సైనింగ్ స్టార్ అవార్డును జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా అందుకున్నారని ఆయన తెలిపారు. ప్రతిదానిలో నిబద్ధత, కృషికి వారు సాధించిన ప్రతి భనే నిదర్శనమని అన్నారు. ఈ అవార్డు కింద ఒకొక్కరికి రూ.20 వేల నగదు, ప్రశంస పత్రం కలెక్టర్ చేతుమీదుగా ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. అవార్డు అందుకున్న జగదీష్, రవితేజలను ప్రిన్సిపల్ సత్యనారాయణమూర్తి, పాఠశాల సిబ్బంది అభినందిం చారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ



పోలీసులకు దొంగతనం జరిగిన తీరును చూపుతున్న ఇంటి యజమాని

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని తాలుక పోలీస్‌స్టేషన్ పరిధిలో తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి 4తులాల బంగారు, రూ.1లక్ష50 వేలు నగదు చోరీకి గురైనట్లు తాలుక పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే నంద్యాల రోడ్డులోని ఆర్టీసి కాలనీ నందు రజనీ కుమార్ శెట్టి అనే వ్యక్తి తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. అతడు గత మూడు రోజుల క్రితం శ్రీశైలానికి దర్శనం నిమిత్తం కుటుంబ సమేతంగా వెళ్లాడు. సోమవారం మధ్యాహ్నం ఇంట్లోకి వెళ్లి చూడగా గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో సీక్రెట్ లాక్ పగలగొట్టి అందులో ఉన్న 4తులాల బంగారు, రూ.1లక్ష50వేలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి తాలుక పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో తాలుక సిఐ శ్రీధర్, క్రైం పార్టీ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి దొంగతనంపై సోదాలు చేస్తూ చుట్టుపక్కల వారిని విచారించారు. రజనీకుమార్ శెట్టి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

# పదిలో ప్రతిభ కనబరిచిన షైనింగ్‌స్టార్ విద్యార్థులకు అవార్డులు

**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుంద ఉన్నత పాఠశాలలో పదవతరగతి పరీక్షను రాసి అత్యుత్తమంగా ప్రతిభను కనబరిచి మంచి మార్కులతో ఉత్తీర్ణులులైన ఐదుగురు సైనింగ్‌స్టార్ విద్యార్థులకు ప్రభుత్వం తరుపున సోమవారం అవార్డును అందించారు.కర్నూల్ పెద్దపాడు వద్ద ఉన్న పుష్పారాజ్ పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు ఎంఎస్. సందేశ్,సింగం ప్రవళిక,బియం. ఫాతిమా,వై,పూజా,హెచ్ రంజిత్‌కుమార్‌లకు రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి టిజి.భరత్,జేసి నవ్య,విద్యా శాఖాధికారి శ్యామూల్ పాల్ చేతుల మీదగా ఐదుగురు విద్యార్థులకు మెడల్స్,సర్టిఫికేట్‌తో పాటు ఒకొక్కరికి రూ.20 వేల చోప్పున చెక్కును అందించారు. ఆవార్డు అందుకున్న విద్యార్థులు,వారి తల్లిదండ్రులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకి, డిప్యూటి సిఎం పవన్‌కల్యాణ్‌కు,విద్యాశాకామంత్రి నారా లోకేశ్‌కు,తాలూకా టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడకు,ఎమ్మేల్యే విరుపాక్షికి,మండల విద్యాశాకాధికారులకు,పాఠశాల ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా కృత జ్ఞలు తెలిపారు.





# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం




యోగపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** యోగా సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని బండి ఆత్మకూరు తహసీల్దారు పద్మావతి, ఎంపిడిఓ దస్తగిరి, యోగ శిక్షకులు నాగేశ్వర రావు తెలిపారు.సోమవారం నిర్వహించిన యోగా మహెూత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా అధికారులు బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శరీరానికే కాకుండా మనస్సుకు కూడా ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. యోగ సాధనను నిత్య జీవితంలో మలుచుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా, చురుకుగా జీవించవచ్చని సూచించారు.మానసిక ఉల్లాసం, మనోధైర్యం కూడా యోగ వల్ల కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం ప్రజలకు యోగ గురించి అవగాహన కల్పించారు.వైద్యాధికారి డాక్టర్ భావన రెడ్డి, ఈఓఆర్డి రామకృష్ణ వేణి, పి ఆర్ ఏ ఈ వెంకట రాముడు, పంచాయతీ కార్యదర్శి అక్బర్,సచివాలయ సిబ్బంది,వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చట్నేపల్లి గ్రామంలో నెలకొన్న స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని విహెచ్‌పి నాయకులు, గ్రామస్తులు పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద గ్రామస్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న సర్వే నెం. 113లో 3.83శెంట్లు, 114లో 1.02శెంట్ల భూమిని స్మశాన వాటిక కోసం వాడుకొనేవారమన్నారు. గత ప్రభుత్వంలో ఈ స్మశాన వాటిక దగ్గరలోనే ఎస్సీ మాదిగ కులానికి చెందిన వారికి ప్రభుత్వమే ఇళ్ల పట్టాలు మంజూరు చేయడమైందన్నారు. రెండు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించాలని చాలా సార్లు కోరమన్నారు. ఇదే స్థలంలోనే హిందూవులకు కూడ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. అనంతరం వారు తహశీల్దార్ రవికి వినతిపత్రం సమర్పించారు. గ్రామస్థులు భారీగా తరలిరావడంతో సిఐ రామానుజులు, ఎస్.ఐ శివాజీ ఆధ్వర్యంలో ఏలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టారు.

# మహిళల పై అసభ్యంగా మాట్లాడడం సిగ్గుచేటు

**– టీడీపీ మహిళా అధ్యక్షురాలు**



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న మహిళలు

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** రాజదాని అమరావతిపై జర్నలిస్టులు కృష్ణంరాజు, శ్రీనివాసరావులు అసభ్యకరవ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని టీడీపీ మహిళా అధ్యక్షురాలు ఈరమ్మ, కవితలు పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ, సాక్షిచానల్‌లో కృష్ణం రాజు అనే వ్యక్తి రాజదానిపై, అమరావతికి భూములు ఇచ్చిన మహిళలపై మాట్లాడారని మండిపడ్డారు. రాజదాని మహిళలు అంటే నాలుగుజిల్లాల వారే ఉన్నారని తెలిపారు. ఈ ఘటనను సాక్షి యజమాన్యం ఖండించలేదన్నారు. అనంతరం జర్నలిస్టులపై చర్యలు తీసుకోవాలని రూరల్ సిఐ పులి శేఖర్‌కు ఫిర్యాదు చేశారు.

# దివంగత పంచాయతీ కార్యదర్శి సుజాతకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న మండల పరిషత్ సిబ్బంది

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన గోస్పాడు మండలంలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శి సుజాతకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చిన్న వయస్సులోనే రోడ్డు ప్రమాదంలో సుజాత మరణించడం ఎంతో బాధకరమని అన్నారు. మండలంలోని రూపనగూడు గ్రామానికి పంచాయతీ కార్యదర్శిగా సుజాత పని చేసి అందరి మన్ననలను పొందిందని అన్నారు. ఆమె చనిపోయి తమ అవయవ దానంతో 6 మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని కొనియాడారు. ఏపీవో హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శులు జయరామిరెడ్డి, అబ్దుల్ రహీం, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఫణీత్ కృష్ణ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు ఛైర్మెన్‌ను కలిసిన కురువ సంఘం నాయకులు



**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** ఎమ్మిగనూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ కురువ మల్లయ్యను సోమవారం పెద్ద మరివీడు గ్రామంలోని ఆయన నివాసంలో కురువ సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కురువ మల్లయ్యను శాలువా, పూలమాలతో సత్కరించి శ్రీ భక్తకనకదాసు జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగస్వామి, ఉపాధ్యక్షులు పెద్వాడు ధనుంజయ, నాయకులు పెద్దపాడు పుల్న్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

మంగళవారం | 10 జూన్ 2025

# అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి

## – సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**ఆదోని, మేజర్ న్యూస్ :** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని నాణ్యతగా పరిష్కారం అయ్యేటట్లు చర్యలు చేప ట్టాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొ న్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాల యంలో ప్రజల నుంచి అర్జీలను సబ్ కలెక్టర్ స్వీకరించా రు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య తనిస్తున్న అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీతగడు వులోగా పరిష్క రించాలన్నారు. ఈ ప్రజాఫిర్యా దుల పరిష్కార వేదికలను నేరుగా పర్యవేక్షణ చేసే అవకాశం కూడా ఉందన్నారు. ఇప్పటికే పెండిం గ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలోని దరఖాస్తులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరిం చారు. ఆదోని మండలం పెద్దతుంబళం గ్రా మానికి చెందిన తిమ్మయ్యకు సంబంధించి వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. ఆదోని


దివ్యాంగుడి నుండి అర్జీ స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

మండలంలో సుమారు 1000 మందిపైగా దివ్యాంగులు నివసిస్తున్నారని, మండల వ్యాప్తంగా 70కిపైగా దివ్యాంగులు పొదుపు సంఘాలు ఉన్నాయని విజేత వికలాం గుల మండల సమైక్య సభ్యులు హనుమంతరెడ్డి, అనంతరత్నం, దేవప్ప, నాగ రాజులు తెలిపారు. వారికి ఐదు శెంట్ల భూమిని కేటాయించాలని, దివ్యాంగుల కార్పొరే షన్లలో ఉన్న సభ్యులకు రుణాలను మంజూరు చేయాలని కోరారు. ఆదోని పట్టణంలోని 37వ వార్డు కాలనీలో నూతనంగా విద్యుత్ స్తంభాలు నిర్మించారు. కాలనీలో శిథిలావస్థమైన విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య సభ్యులు వెంకటేష్ అర్జీ సమర్పించారు. ఆదోని మండలం మండిగిరి పంచాయతీలోని రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో నాలుగు రోజులకు ఒకసారి తాగునీరు వచ్చేవి. ప్రస్తుతం పైపులైన్ సమస్య వలన గత 20రోజులుగా తాగునీరు రావడం లేదని, అధికారులు విచారణ చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీకి చెందిన ముని, శేఖర్, అంజినమ్మ, సుగనమ్మ, కాలనీ వాసులు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్ర మంలో కార్యాలయ పరిపాలన అధికారిణి వసుం ,ద ర, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, డిఎల్‌డిఓ రమణరెడ్డి, డిఎల్‌పిఓ నూర్జాహాన్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ ఉల్లా, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ, ఆర్టీసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఉప తహశీల్దారు వలి బాష, తదిత రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రసంశాపత్రం, రూ.20 వేల చెక్కు బహుమతి

### బండి ఆత్మకూరు మండలానికి చెందిన 6 గురు విద్యార్థులకు అవార్డులు


కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విద్యార్థిని రేష్మ

**బండి ఆత్మకూరు రూరల్ ,మేజర్ న్యూస్ :** పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ చూపించిన విద్యా ర్థులకు సోమవారం స్పం దన కార్యక్రమంలో మైనా ర్టీశాఖ మంత్రి ఫరూక్ జిల్లా కలెక్టర్ రాజకు మారి గణియా చేతుల మీదుగా ప్రశంశా పత్రం తోపాటు ,మెడల్, 20 వేల రూపాయల చెక్కును బహు మతిగా అందజేశారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని ఉద్దేశంతో షైనింగ్ స్టార్స్ పేర నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం ఘనంగా సన్మానించా రు.సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు జెడ్పీ హెచ్ విద్యార్థిని సుమంత్, యర్రగుంట్ల జడ్పీహెచ్ విద్యార్థి శృతిపాటు,జ్యోతి పాఠశాల విద్యార్థులు షేక్ రేష్మ,మల్లేశ్వరి, శ్రీ మహాలక్ష్మి,పవిత్ర లకు వారి తల్లి దండ్రుల సమక్షంలో బహుమతులు అందజేయడం గమనార్హం .సోమవారం నాడు జరిగిన ఈ వేడుకలో బండి ఆత్మకూరు కి చెందిన విద్యార్థిని రేష్మ తండ్రి ఆబిద్ ను కూడా వేదికపై పిలిచి వారి కుటుంబ నేపథ్యం అడగడం విశేషం. అవార్డులు పొందిన విద్యార్థులకు తహసిల్దార్ పద్మావతి ఎంపీడీవో దస్తగిరి, మండల విద్యా శాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డి లతో పాటు పలువురు అభినందించారు.

# నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించండి

## – నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు


ప్రజా ఫిర్యాదులు తీసుకుంటున్న కమీషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెంచే విధంగా నిర్దేశిత గడువు లోపు వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయలలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13అర్జీలు వచ్చాయి. ఒక్కో అర్జీదారుడి సమస్యను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమీషనర్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్‌ఈ శేషసాయి, ఆర్‌ఓ జునైద్, టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ ప్రత్యేక క్యాంపులు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు మండలంలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ క్యాంపు ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పని చేస్తాయని అన్నారు. 10,11వ తేదీలలో మాయలూరు, ఇంజేడు గ్రామాల సచివాలయాల్లో, 12, 13 వ తేదీలలో అల్లూరు, సుద్దమళ్ళ గ్రామ సచివాలయాల్లో ఈ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# అర్జీదారులు సంతృప్తి పొందేలా సమస్యలు పరిష్కరించాలి


అర్జీలు స్వీకరిస్తున్న హౌసింగ్ పిడి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అర్జీదారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరిం చాలని హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డి ప్యూటీ కలెక్టర్లు వెంక టేశ్వర్లు, అనురాధలు అధికారులను కోరారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరి యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం పిజిఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలని అర్జీదారునితో మాట్లాడి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్ప టికప్పుడు చూడాలని, అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్‌లో లేకుండా చూడాల న్నారు. సిఎంఓ గ్రీవెన్స్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను కోరారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో టిఫా స్కాన్ ప్రారంభం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో టిఫా స్కాన్ టెస్ట్ న్యూ డయాగ్నోస్టిక్ బ్లాక్‌లో ఉన్న టిఫా స్కాన్‌ను ఫ్యామిలీ ప్లానింగ్ ఓపిలో నూతనంగా ఏర్పాటు చేసి గర్భిణిలకు గర్భంలోని శిశువు ఎదుగుదల వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే టిఫా స్కాన్‌ను సోమవారం ప్రారంభించి ఆసుపత్రిలో ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లీ, బిడ్డల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా గర్భిణులకు ఓపి దగ్గరే టిఫా స్కానింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొ చ్చామన్నారు. టిఫా స్కానింగ్ అందుబాటులోకి తీసుకొచ్చి నందుకు ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లుకు రేడియాలజీ, గైనిక్ హెచ్‌ఓడిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెం డెంట్ శ్రీరాములు, సిఎస్ఆర్ఎంఓ డా. వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, రేడియాలజీ హెచ్‌ఓడి, గైనిక్ హెచ్‌ఓడి డా. రాధారాణి, అడ్మినిస్ట్రేటర్స్ శ్రీలక్ష్మి, కిరణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


టిఫా స్కాన్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

# ఈఏపిసిఈటిలో మెరిసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు




సి.రవికిరణ్, వై.సుస్మిత, కె.నరసింహప్రసాద్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** 2025 మే నెలలో ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిం చిన ఈఏపిసిఈటిలో ప్యాపిలి ప్రభుత్వ జూనియర్‌కళాశాల విద్యా ర్థులు 23 మంది పరీక్షలు వ్రాయ గా అందులో 13మంది ఎంపికై య్యారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం సోమవారం ఒక ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులుకు కళాశాలలో ఎటువంటి శిక్షణ ఇవ్వకపోయిన మా కళాశాల విద్యార్థులు వై.సుస్మిత, సి.రవికిరణ్, జివి.సాయినితిన్, కె.నరసింహప్రసాద్, కె.నరేష్, ఎస్.మస్తాన్‌బీ, పావని, జె.వెంకటేశ్వర్లు, అరుణ్‌లు మంచి ర్యాంక్‌లు సాధించారన్నారు. 2025-2026 విద్యా సంవత్సరం నుండి ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఎన్‌ఈఈటి, జెఈఈ, ఈఏపిసిఈటిలో ప్రత్యేక శిక్షణ, మెటీరియల్‌ను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.

# దొంగతనం కేసులో ముద్దాయిలు అరెస్టు

## పోలీస్ సిబ్బందికి రివార్డు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల, కాకినాడ, వెస్టుగోదావరి, కృష్ణ, నల్గొండ జిల్లాల్లో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన దొంగతనాల కేసుల్లో ముద్దా యిలను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు నంద్యాల సబ్‌డివిజన్ ఏఎస్పీ మందా జావలి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సురేష్ కుమార్, పాణ్యం సీఐ కిరణ్ కుమా ర్‌రెడ్డి, పాణ్యం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డిలు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన కట్టా శివశంకర్, కోరాడ వెంకటేశ్వరరావులను అరెస్టు చేసినట్లు తెలిపారు. పాణ్యం సమీపంలోని సుగాలిమెట్ట వద్ద అదుపులోకి తీసుకొని వారి వద్ద పావు కేజీ బంగారును, కేజీ వెండి ఆభరణాలను కొంత నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. ముద్దాయిలిద్దరు గతంలో దొంగతనం కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో శిక్ష అనుభవించారని అన్నారు. కట్ట శివశంకర్ 20 దొంగ తనాలు, కోరాడ వెంకటేశ్వరరావుపై 40 దొంగతనం కేసులు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా కర్నూలు డీఐజీ ప్రవీణ్‌కుమార్, నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఏఎస్పీ యుగంధర్‌బాబు, సబ్ డివిజన్ ఏఎస్పీ మందా జావలి ఆల్ఫోన్స్‌లు నిందితులను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.


పోలీస్ సిబ్బందికి రివార్డు అందజేస్తున్న ఏఎస్పీ మందా జావలి ఆల్ఫోన్స్

## జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రి ఫరూక్



జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఫరూక్, కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం విజయవాడ నుంచి స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ యాక్షన్ ప్లాన్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్‌లో వర్చువల్ విధానంలో అన్ని జిల్లాలు, నియోజకవర్గాల్లో ప్రారంభించిన అనంతరం కలెక్టరేట్‌లోని జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ రాజకుమారితో కలిసి రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ పేదరికంలేని సమాజం, ఉద్యోగ కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, నీటి శుభ్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి, నాణ్యమైన ఉత్పత్తులు, తదితర 10 ప్రధాన సూత్రాలతో డాక్యుమెంట్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించడం జరుగుతుందని మంత్రికి వివరించారు. ప్రతి కార్యాలయంలో 5మంది సచివాలయ సిబ్బంది చొప్పున ఏడు నియోజకవర్గాల్లో 35మంది జిల్లా కేంద్రంలో 5మంది చొప్పున పనిచేయడానికి సుమారుగా 40మంది సచివాలయ సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. మౌళిక సదుపాయాలకు రూ. 10లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. యాక్షన్ ప్లాన్ యూనిట్ ద్వారా దాదాపు 293 రకాల సేవలు వినియోగంలోకి వస్తాయని తెలిపారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ , డీఆర్వో రామునాయక్, సీపీఓ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## 80 శాతం సబ్సిడీతో కిసాన్ డ్రోన్‌ను రైతులు సద్వినియోగం చేసుకోండి



డ్రోన్ వద్ద అధికార యంత్రాంగం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డిలు ద్వారాక రైతు మిత్ర గ్రూప్‌కు కిసాన్ డ్రోన్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వెలుగోడు మండలం అబ్దుల్లాపురం గ్రామం ద్వారాక రైతు మిత్ర గ్రూపు రైతులకు వ్యవసాయ శాఖ అధికారుల గ్రామ స్థాయి వ్యవసాయ యాంత్రీకరణ బ్యాంక్ ఏర్పాటు కొరకు సంతజూటూరు యూనియన్ బ్యాంక్ ద్వారా రుణం పొంది 80 శాతం సబ్సిడీతో డ్రోగో కంపెనీ వారు కిసాన్ డ్రోన్‌ను లబ్ధిపొందారు. డ్రోన్ పూర్తి విలువ రూ. 9.80 లక్షల కాగా, ప్రభుత్వం రూ. 7.80 లక్షలకు సబ్సిడీ పోగా రైతులు రూ. 2లక్షలు చెల్లించి డ్రోన్ పొందారు. డ్రోన్ ద్వారా ఖచ్చితమైన వ్యవసాయ పురుగు మందులు, ఎరువుల వాడకం, సమర్థవంతమైన నీటి వినియోగంలో సహాయ పడతాయని తెలిపారు. డ్రోన్లు రైతులకు భూమి పరిమాణం, పంటల విభాగీకరణ, మట్టిని న్యాప్ చేయడంలో సహాయ పడతాయని అన్నారు. రైతులకు నీరు, ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల వంటివి మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవడంలో సహాయపడతాయని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వారకా రైతు మిత్ర గ్రూపు కన్వీనర్ దేశం శివశంకర్‌రెడ్డి, రఘుస్వామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, సంతజూటూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్, వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామలక్ష్మి, నాగమణి, రామకృష్ణ, అంజిత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీ పద్మా చౌదరి, టిడిపి సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు పి హనుమంతరావు చౌదరిలు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ అమరావతి మీద విద్వేశంతో చేస్తున్న అసత్య ప్రచారం మీ దిగజారుడుతనానికి పారాకాష్ట అన్నారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే అది మీ మీదే పడుతుందని, అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది మీ తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందన్నారు. చానల్‌లో కూర్చొని మాట్లాడిన కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజులపై కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుందన్నారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని మా సిఎం చంద్రబాబునాయుడు పదే పదే హెచ్చరిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్టప్రకారం శిక్షకు గురికాక తప్పదన్నారు. మహిళలను కించపరిచేలా ఎవరైనా మాట్లాడితే కూటమి ప్రభుత్వం ఊరుకోదన్నారు. రాష్ట్ర మహిళల్ని అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మీ పద్మా చౌదరి, హనుమంతరావు చౌదరిలు

## మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థికి ప్రతిభా పురస్కారం



అవార్డు అందుకున్న జమీమా

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** బనగానపల్లె రవ్వలకొండ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజి విద్యార్థినీ గరుడ జమీమాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నిర్వహించిన షైనింగ్ స్టార్ 2025 ప్రతిభా పురస్కారాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతులమీదుగా అందుకోవడం జరిగింది. ఈ పురస్కారాన్ని అందుకున్న విద్యార్థి జమిమాకు ప్రిన్సిపల్ రామలక్ష్మి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం నుండి సర్టిఫికేట్, మెడల్స్ మరియు రూ. 20వేల రూపాయల నగదును అందించడం జరిగింది. ఈ విద్యార్థినీ సభలో మాట్లాడటం కలెక్టర్ రాజకుమారిని ఆకట్టుకోవడంతో ఆ విద్యార్థినీని అభినందించి తన దగ్గర కూర్చొబెట్టుకున్నారని తెలిపారు. ఈ పురస్కారానికి ఎంపికైనందుకు ఉపాధ్యాయులు, విద్యార్థినీని అభినందించారు.

## సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖ అధికారులు తప్పక హాజరు కావాలి - ఎంపీడీవో గోపికృష్ణ

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ఈనెల 13వ తేదీన ఎంపీడీవో కార్యాలయంలో మండల అధ్యక్షురాలు సువర్ణమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గోపీకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఆయా శాఖల అధికారులు, ఇతర శాఖల అధికారులందరూ తప్పక హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు. అలాగే ఎంపీటీసీ, కోఆప్షన్ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ సమావేశానికి హాజరయ్యే అధికారులు 9వ తేదీన 20 కాపీలు మండల కార్యాలయంకు అందజేయాలని, 13వ తేదీ హార్డ్ కాపీలతో హాజరు కావాలని, ఆరోజు మండలంలో జరుగుతున్న ఆయా శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. కావున ప్రతి అధికారి మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## పి.ఆర్.అసిస్టెంట్ ఇంజనీర్ మల్లయ్య పై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని బసలదోడ్డి గ్రామంలో గత వైసిపి హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 8 లక్షల10వేలు700లు. రూ5 లక్షల 32వేల454లు. రూ9 లక్షల 9వేల 661రూపాయలు మొత్తం రూ. 22లక్షలు 52వేల815లతో గ్రామంలో సిమెంట్ రోడ్లు. డ్రెయినేజీ లు వంటి పనులు చేయించడం జరిగిందని బసలదోడ్డి గ్రామం సర్పంచ్ రాలు బుడ్డ అంజినమ్మ భర్త శివరాములు సోమవారం విలేకరులకు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అలాగే రూ22 లక్షలు 52.వేల815లలో కేవలం పెద్దకడుబూరు మండల పిఆర్ ఎఇ మల్లయ్య నాకు కేవలం రూ11లక్షలరూ60వేలు మాత్రమే నాబ్యాంకు ఖాతాలోకి జమచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంకా తనకు రావాల్సిన మొత్తం రూ10లక్షలు 92.వేల812 రూపాయలు నా ఖాతాకు జమచేయకుండా పిఆర్ ఎఇ మల్లయ్య అదిగో ఇదిగో అంటూ తన చుట్టూ 4సంవత్సారాలు తిరగడం జరిగిందని ఆయన చెప్పారు. అంతే కాకుండా నీకు ఇంకా ఎక్కడ డబ్బులు వస్తాయి అంటూ నిన్నే బెదిరింపులకు గురిచేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడితున్నా పెద్దకడుబూరు మండల పిఆర్ ఇంచార్జ్ ఎఈ మల్లయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా తనకు రావాల్సిన మొత్తాన్ని పిఆర్ ఎఈ మల్లయ్య నుంచి పెండింగ్ లో ఉన్న బిల్లులు మంజూరు చేయించాల్సిందిగా ఆయన సబ్ కలెక్టర్ ను కోరారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును కలెక్టర్ పరిశీలించి ఆ అధికారిని కార్యాలయానికి పిలిపించి న్యాయం చేస్తామని తనకు హామీ ఇచ్చానట్లు అయన చెప్పారు.

## విద్యార్థులు మంచి మార్కులు సాధించడం అభినందనీయం




షైనింగ్‌స్టార్ అవార్డు అందుకున్న విద్యార్థులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి లో విద్యార్థులు మంచి మార్కులు సాధించడం అభినందనీయంమని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. మండల పరిధిలోని లొద్దిపల్లె గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జి ధర్మ సాయి 584, కాల్వ బుగ్గలో ఉన్న ఏపిఆర్ఎస్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో డి మహమ్మద్ బాష 587, ఎం మధన్ 586, కె ఉదయ్‌కుమార్ 586, పి కిరణ్ కుమార్ 586, ఎస్ రంజిత్ నాయక్ 577, పివై సుమంత్ 580, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మార్కులు సాధించడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాంలు నిరుపేదల కుటుంబాల్లో జన్మించి కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించి భారతరత్న అవార్డు గ్రహీ తలయ్యారన్నారు. ఓర్వకల్లు విద్యార్థులకు అవార్డులు రావడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని జీవితంలో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డు, మెడల్స్, సర్టిఫికేట్లను అందచేసి రూ. 20వేలు అందచేశారు.

## పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డులు



ప్రతిభా అవార్డులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ షమీమ్‌బేగం

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమమైన ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డులను ప్రకటించింది. అందులో భాగంగా పదవ తరగతి పరీక్షలలో ఉత్తమమైన మార్కులు సాధించిన వెల్దుర్తికి చెందిన స్థానిక మహాత్మ జ్యోతిరావుపూలే బీసి బాలికల గురుకులం విద్యార్థినీలు బోయ మహేశ్వరి, గంగసాని హాసిని, తనగల కేశమ్మ, మేకల అశ్రితవర్ధిని, ముందరింటి సింధు, ఎం. సౌమ్యలకు సోమవారం షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డులతో పాటు రూ. 20వేల ప్రోత్సాహక నగదు, పతకం, ప్రశంసపత్రాన్ని జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షమీమ్‌బేగం మాట్లాడుతూ తమ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో పదుల సంఖ్యలో 500ల పైచిలుకు మార్కులు సాధించడం, వారిలో ఆరుగురు ప్రతిభా అవార్డులు పొందడం గర్వంగా ఉందన్నారు. అదేవిధంగా ఉత్తమమైన మార్కులు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

సూర్య

మంగళవారం | 10 జూన్ 2025

# విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు




**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలో పదో తరగతిలో అత్యంత ప్రతిభ కనబరచిన ఆరుగురు విద్యార్థులకు కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా ప్రతిభా పురస్కారా లు అందుకున్నారని ఎంఈఓలు అనురాధ,న్యాంతులప్ప సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పదవ తరగతి విద్యార్థుల ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో చాగలమర్రి మండలం కు చెందిన ఆరుగురు విద్యార్థులు జిల్లా కలెక్టర్ సమక్షం లో షైనింగ్ స్టార్స్‌గా ప్రతిభ పురస్కారములను చైతన్య భారతి పాఠశాలకు చెందిన పొన్నంపల్లి అంబికా శ్రీ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దూరు కు చెందిన షేక్ షవానా, జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన మాచికంటి గాయత్రి,చైతన్య భారతి పాఠశాలకు చెందిన మీసా కనిష్ తేజ, జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠ శాలకు చెందిన పఠాన్ ఐజా అలీ, రాఘవేంద్ర పాఠశాలకు చెందిన హస్తం శైలజ అనే ఆరుగురు విద్యార్థులు ప్రతిభా పురస్కారాలను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ విద్యా ర్థులకు 20వేల నగదు బహుమతితో పాటు ఒక మెమెంటోను మరియు ప్రశంసా పత్రంను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా,డీఈఓ జనార్దనరెడ్డిలు అందజేసారన్నారు. విద్యా ర్థుల కు ప్రతిభా పురస్కారాలు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యా యులకు వారు అభినందనలు తెలియజేశారు.

## రోజుదినచర్యలో యోగా ఒక భాగం కావాలి-ఎంపీడీఓ రాణెమ్మ

**- మండలంలో యోగా పై ర్యాలీ**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జున్21న11అంతర్జాతీయ యోగ దినోత్సవంను పురస్కరించుకొని దేశమంతా యోగాంధ్రా మాసం కార్యక్రమం ను ఏర్పాటు జయప్రదం చేయాలనీ ఆదేశించింది. అందులో భాగంగా జిల్లా అధికారులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసే విధంగా కార్యాచరణ రూపొందించారు. మండలంలో ప్రత్యేకంగా13మంది పిరమిడ్ మాస్టర్లకు శిక్షణ ఇప్పించారు. వీరిద్వారా మండల స్థాయి,గ్రామస్థాయి సచివాలయాలలో ఈ నెల 21నుండి జూన్ 21వరకు యోగ తరగతులు నిర్వహించి ప్రజలకు జీవన విధానంలో యోగాను ఒక భాగం చేసుకొనే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.నేటి కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ ఆధ్వర్యంలో మండల అధికారులు ఎంపీడీఓ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు యోగ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ యోగ శిక్షణ తరగతులకు ప్రజా ప్రతినిధులను, ప్రజలను,యువతను భాగస్వామ్యం చేసి జయప్రదం చేశారన్నారు.ప్రతి మనిషి తన జీవన విధానంలో యోగాను ఒక్క భాగం చేసుకోవాలని ఎంపీడీఓ రాణెమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తముడు, ఎంపీడీఓ రాణెమ్మ,ఎస్ఓ. శ్రీనివాసులు, ఏపీఎం రామేశ్వర్, ఏపీఓ రామన్న, ఉపాధి సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మండలంలో యోగ ర్యాలీ నిర్వహించిన అధికారులు

## యోగాతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** యోగా ద్వారానే ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర టిడిపి తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో స్థానిక ఎంపిడిఓ ప్రభావతిదేవి అధ్వర్యంలో యోగా ఆంధ్ర కార్యక్రమం పై అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ముందుగా ర్యాలీ స్థానిక ఎస్సీ కాలనీ నుండి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు నరవ రమాకాంత రెడ్డి. రామ్మోహన్ రెడ్డి. వైద్య సిబ్బంది. రెవెన్యూ.అంగన్వాడీ కార్యకర్తలు. ఆషావర్కర్ల ప్లేకార్డులను చేతపట్టుకొని గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ మానవహారంగా ఏర్పడి ఎంపిడిఓ ప్రభావతిదేవి. మండల యోగాంధ్ర ప్రోగ్రాం అధికారిణి. ఎంపిపి శ్రీ విద్య. రాష్ట్ర టిడిపి తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగా చేయడం వలన ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు. అలాగే యోగా చేయడం వలన ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని యోగాసనం చేయడం వల్లన ఆయ్యువు పెరుగు తుందని వారు అన్నారు అదేవిధంగా యోగా చేయడం వలన వ్యాధు లు ధరిచేరవని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇవోఆర్డీ జయరాముడు. ఎంపిడిఓ ఎఎస్ఓ వెంకటేశ్వర్లు. ఎపిఎం శ్రీనివాసులు వెలుగు సిబ్బంది. ఎపిఓ చంద్రశేఖర్. ఉపాధి హామీ పథకం సిబ్బంది. వైద్య సిబ్బంది. విఆర్వోలు. అంగన్వాడీ కార్యకర్తలు ఆషావర్కర్ల. పాల్గొన్నారు.



అధికారులు ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించిన దృశ్యం

# ప్రశాంతమైన జీవితానికి యోగా అవసరం

**యోగాంధ్ర కమిటీ ప్రతినిధులు**



ర్యాలీలో పాల్గొన్న యోగాంధ్ర ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** ప్రశాంతమైన జీవితానికి యోగా ఎంతో దోహదపడుతుందని యోగాంధ్ర ప్రతినిధులు ఎంపిడిఓ సుహాసినీ, తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఈఓఆర్‌డి రవికిషోర్, హోమియోపతి వైద్యాధికారి డాక్టర్ భారతి, ఎంఈఓ-2 రమేష్‌లు అన్నారు. ఈ సందర్భంగా యోగాపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నుండి పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాతబస్టాండ్ మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాదిపోగు సుంకన్న, టిడిపి నాయకులు బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు, మండల టిడిపి అధ్యక్షులు టి.బలరాంగౌడ్, రమాకాంత్‌రెడ్డి, సుధాకర్, మురళీరెడ్డి, రాఘవేంద్ర, ఏపిఓ లక్ష్మన్న, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈఈ మునెయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సరస్వతి, శ్రీదేవి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తులసిరెడ్డి, ఏపిఎం రమాదేవి, మేజర్ పంచాయితీ సెక్రటరీ గురుస్వామి, సచివాలయాల సిబ్బంది, పొదుపు మహిళలు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

### రెవెన్యూ అధికారులపై

## టిడిపి నాయకుడి దౌర్జన్యం

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** డోన్ రెవెన్యూ అధికారులపై మండల పరిధిలోని గోసానిపల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, రేషన్ డీలర్ మల్లయ్య రెచ్చిపోయాడు. సోమవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో గోసానిపల్లె గ్రామానికి చెందిన డీలర్ మల్లయ్య తనకు రావాల్సిన అదనపు కోటా రేషన్ విషయంలో డిప్యూటి తహశిల్దార్ సునీల్‌రాజా, కంప్యూటర్ ఆపరేటర్ దీపక్‌లతో వాగ్వివాదానికి దిగాడు. తమ పరిధిలో తమ పనితాము చేశామని, జిల్లా కార్యాలయాల్లో జాప్యం జరుగుతుందని వారు ఎంత చెప్పినా వినిపించుకోకుండా నానా మాటలతో దుర్భాషలాడారు. రెవెన్యూ అధికారులపై సాక్షాత్తు రెవెన్యూ కార్యాలయంలోనే ఈ తరహా దౌర్జన్యానికి దిగడం సమంజసంకాదని పలువురు అభిప్రాయపడుతున్నా రు. గతంలో కూడా డోన్‌కు చెందిన ఓ నాయకుడు రెవెన్యూ అధికా రులపై రెచ్చిపోగా టిడిపి ముఖ్యనేత ఒకరు మందలించినట్లు సమా చారం. కాగా మల్లయ్య విషయంలో ఎలా స్పందిస్తారో చూడాలి మరి.

## దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సీపీఎం వినతి


మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని పట్టణం లోని 42వార్డులలో దోమల నివారణకు వెంటనేచర్యలు చేపట్టాలని సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, పట్టణ కమిటీ సభ్యులు వీరేష్ ,మోహన్‌లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలతో దోమలు వృద్ధి చెందడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులలో ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయన్నారు. సీజనల్, వైరల్ వ్యాధులతో ప్రజలు ఆసుపత్రుల చుట్టూ వైద్యం కోసం తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. దోమల నియంత్రణకు మున్సిపల్ అధికారులు ఫాగింగ్, హైపోద్రవాన్ని, బ్లీచింగ్ పౌడర్ లాంటి చర్యలు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలలో తరుచుగా చేపట్టాలని వారు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# శరవేగంగా డ్రైనేజీ పనులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలో ఎంతో కాలంగా డ్రైనేజ పనులు పనుల నిర్వహణ సరిగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతుంది. ఈ విషయం మంత్రి దృష్టికి రావడంతో ప్రత్యేక చొరవ తీసుకొని అండర్ డ్రైనేజ పనులు కాల్వలను శుభ్రం చేయడం జరుగుతుంది. అలాగే పాతబస్టాండు సమీపంలో డ్రైనేజ వ్యవస్థ పూర్తిగా స్థంబించిపోవడంతో అక్కడ కల్వర్టు పూర్తిగా శుభ్రం చేసి దాన్ని నిర్మాణానికి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగింది. అలాగే బనగానపల్లె పట్టణంలో పంచాయితీ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.


డ్రైనేజిని శుభ్రం చేస్తున్న దృశ్యం

# ఎంపిడిఒ ఆధ్వర్యంలో యోగాంధ్రా ర్యాలీ



యోగాంధ్రర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** కలెక్టర్ ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలో సోమవారంనాడు ఎంపిడిఒ నాగరాజు, ఈ.ఒ.ఆర్డీ సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నందు పెట్రోల్‌బంకు కూడలి వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని యోగా చేయడం ద్వారా వొత్తిడిని తగ్గించుకోవడంతోపాటు మానసిక సమస్యల నుంచి కోలుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో యునాని , ఆయుర్వేద వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మూలపెద్దమ్మ దేవర వేడుకలు


గండ దీప కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిల ప్రియ

**దొర్నిపాడు, మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని డబ్బూ గోవిందిన్నె గ్రామంలో వెలసిన శ్రీ మూలపెద్దమ్మ తల్లి దేవర వేడుకలు ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఉదయం 7గం సమయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అత్యంత భక్తి శ్రద్దలతో గండ దీప కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మూలపెద్దమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామం లో విధులన్నీ ప్రజలు పెద్దమ్మను దర్శించుకునే భక్తులతో కిక్కిరిసిపోయాయితెల్లవారు జామున నుండే పెద్దమ్మను దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు క్యూ లైన్ నిల్చొని మొక్కుబడులు చెల్లించుకున్నారు అనంతరం మంచు మనోజ్ మౌనిక దంపతులు శ్రీ మూలపెద్దమ్మ ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు జరిగిందికార్యక్రమం లో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భూమా జగత్ విఖ్యత్ రెడ్డిభూమా బ్రహ్మానందీశ్వర రెడ్డి భూమా సంతోష్ రెడ్డి భూమా సందీప్ రెడ్డి భూమా కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.




శ్రీ మూలపెద్దమ్మ దేవర వేడుకల్లో పాల్గొన్న మంచు మనోజ్ మౌనిక దంపతులు

# యోగా పై ప్రజల్లో అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో, ఎంఆర్ఓ

**మిడుతూర్ మేజర్ న్యూస్ :** శారీరక, మానసిక ఆరోగ్య రక్షణకు, ఒత్తిడి నివా రణకు యోగా చాలా ఉపయోగం ఉంటుంది అని ఎంపీడీవో దశరథ రామయ్య, ఎమ్మార్వో శ్రీనివాసులు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 21.5 2025 నుండి 21.6.2025 వరకు యోగ దినోత్సవం జరపాలని అన్నారు. మిడుతూరు తహశీల్దార్ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు యోగేంద్ర ర్యాలీ నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతు శారీరక, మానసిక ఆరోగ్య రక్షణకు, ఒత్తిడి నివారణకు యోగా చాలా ఉపయోగపడుతుందనిఅన్నారు. యోగానురోజువారీజీవన విధానం లో భాగంగా చేసుకోవాలని, రోజు క్రమం తప్పకుండా యోగా చేస్తే రోగాలు రావని ఉన్న రోగాలు నయం అవుతావని తెలిపారు. యోగా విశిష్టతను ప్రపంచ దేశాలు గుర్తించాయని అన్నారు. రోజు పది నిమిషాలు ధ్యానం చేస్తే రోజంతా మానసికంగా శారీరకంగా హుషారుగా ఉంటారని, ఇది పిల్లలకే కాదు పెద్దలకు కూడా చాలా ముఖ్యమని అన్నారు. యోగాలో భాగంగా ప్రాణాయామం, ధ్యానం రోజు చేయాలని అన్నారు. యోగా పై ప్రజలకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించి జీవనశైలిలో మార్పు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులు, ఏవో పీరునాయక్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సురేష్ పంచాయతీ కార్యదర్శి గోవింద్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అశోక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు



**పాములపాడు,మేజర్ న్యూస్ :** స్థానిక ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు నలుగురికి షైనింగ్ స్టార్ అవార్డులు వచ్చాయని ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన మల్లన్న యశస్విని హైమావతి భారతి అనే విద్యార్థులకు నంద్యాల జిల్లా కేంద్రంలో మంత్రి ఫరూక్ జిల్లా కలెక్టర్ రాజకుమారీ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారని చెప్పారు. విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులు సహకారం అందించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు విద్యార్థులను అభినందించారు.

## విద్యార్థులకు ప్రతిభా అవార్డులు అందుకున్న బర్డ్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల



**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** మండలంలో బర్డ్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థి కందుల శరణ్య1000/973 అత్యంత ప్రతిభ కనబరచిన బర్డ్స్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులకు విద్యార్థులకు కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నారని ఎంఈఓలు అనురాధ,న్యాంతుల్లాలు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇంటర్ విద్యార్థుల ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో చాగలమర్రి మండలంకు ముత్యాలపాడు సమీపంలోని బర్డ్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా కలెక్టర్ సమక్షంలో షైనింగ్ స్టార్స్‌గా ప్రతిభ పురస్కారములనువిద్యార్థులు ప్రతిభా పురస్కారాలను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ విద్యార్థులకు 20వేల నగదు బహుమతితో పాటు ఒక మెమెంటోను మరియు ప్రశంసా పత్రంనుజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా,డీఈఓ జనార్ధన్‌రెడ్డిలు అందజేసారన్నారు. ప్రతిభాకృషిచేసిన అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ వలపర్లపాల్ రాజారావు అభినందనలు తెలియజేశారు.

## కృష్ణగిరిలో యోగాంధ్రా ర్యాలీ




**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కృష్ణగిరి గ్రామంలో యోగాంధ్రా పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ జి.మోహన్‌కుమార్ మాట్లాడుతూ అందరూ ఆరోగ్యవంతంగా ఉండేందుకు యోగాతోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపిఓ నాగ సులోచన,ఏపిఎం మహేష్,ఏఓ రామస్వామి,పంచాయతీ కార్యదర్శి చిన్న లక్ష్మప్ప,ఇంకా పలువురు అధికారులు కృష్ణగిరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోమవారం అస్వస్థతకు గురయ్యారు. దొర్నిపాడు మండలంలోని డబ్ల్యా గోవిందిన్నె గ్రామంలో జరుగుతున్న మూల పెద్దమ్మ దేవర కార్యక్రమంలో అమ్మవారికి గండాదీపం సమర్పించేందుకు వెళ్లి ఒక్కసారిగా అస్వస్థతకు గురై స్పృహ కోల్పోయారు. వెంటనే టిడిపి నాయకులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను అంబులెన్స్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. ఆళ్లగడ్డలో చికిత్సలు నిర్వహించిన అనంతరం మెరుగైన చికిత్సకోసంనంద్యాల వైద్యశాలకు తరలించారు.

# విద్యార్థులు గేమ్ చేంజర్స్

(మొదటి పేజీ తరువాయి)

విద్యా శాఖ మంత్రి చరిత్ర సృష్టించారన్నారు. విద్యార్థులు కేవలం సాధకులు మాత్రమే కాదని భవిష్యత్తులో ప్రపంచాన్ని మార్చే వారు కూడా అవుతారన్నారు. షైనింగ్ స్టార్స్‌గా ఎంపికైన వారు మిగతా విద్యార్థులకు స్ఫూర్తి కలిగిస్తారన్నారు. అత్యధిక మార్కులు సాధించి షైనింగ్ స్టార్స్ స్థాయికి చేరుకున్న విద్యార్థులను విద్యాభివృద్ధి దిశగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను పిల్లల మీద రుద్దొద్దని మంత్రి తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలు జీవితంలో ఏది కావాలనుకుంటారో ఆ దిశగా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందిందని టెక్నాలజీని వినియోగించుకుని విజయాలు సాధించాలన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి మార్కులు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాంలు చాలా నిరుపేద కుటుంబాల్లో జన్మించారని వారు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించి భారతరత్న అవార్డు గ్రహీతలయ్యారన్నారు. విద్యకు పేదరికం అడ్డు కాదన్నారు. ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ రెసిడెన్షియల్ పాఠశాలకు 6అవార్డులు రావడం గర్వించదగ్గ విషయమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే పాణ్యం నియోజకవర్గంలోని 4మండలాల్లో కెజీబీవీ పాఠశాలలకు రూ. 5కోట్లు, బిసి, ఎస్సీ వసతి గృహాల మరమత్తులకు కూడా రూ. 3కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. చిన్న టేకూరులో ఉన్న ఐఐటి అంబేద్కర్ నీట్ అకాడమీ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మరమత్తుల కొరకు సిఎస్ఆర్ నిధులు రూ. 10లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఇంచార్జ్ కలెక్టర్ డా.బి నవ్య మాట్లాడుతూ బోర్డు పరీక్షలలో బాగా రాణించిన విద్యార్థులను సత్కరించడానికి మన రాష్ట్ర ప్రభుత్వంఈ అద్భుతమైన కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు.


విద్యార్థినీకి సర్టిఫికేట్ అందచేస్తున్న మంత్రి టీజీ భరత్

కుటుంబ జీవితంలో ఎదుర్కొంటున్న అన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ జీవితంలో అన్ని పోరాటాలు ఎదుర్కొని ఒక మైలురాయిని చేరుకోవడం నిజంగా సంతోషంగా ఉందన్నారు. ఇది మిగిలిన విద్యార్థులకు కూడా స్ఫూర్తిగా ఉంటుందన్నారు. ఇదే స్ఫూర్తిగా తీసుకుని చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పిల్లలు ఇంత బాగా మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయులు వెన్నుముకలాగా వెనుక ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులు వచ్చేందుకుగాను ఉపాధ్యాయులు విద్యార్థులకు బాగా శిక్షణనివ్వాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివి పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన 142మంది విద్యార్థులకు, అ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదివి ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల్లో ప్రతిభ చాటిన 35మంది విద్యార్థులకు మంత్రి, ఇంచార్జ్ కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యేలు మెడల్స్, సర్టిఫికేట్స్ అందచేసి రూ. 20వేల చెక్కును అందచేశారు. కార్యక్రమంలో కర్నూలుఆర్డీఓసందీప్‌కుమార్,డిఈఓశామ్యూల్‌పాల్,డివిఈఓ సుధీర్, విద్యార్థిని,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన భాస్కర్ యాదవ్


సీఐ యుగంధర్ సన్మానిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**

ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ ను ఆళ్లగడ్డ తాలూకా యాదవ సంఘం అధ్యక్షులు బండారు భాస్కర్ యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐయుగంధర్‌ను శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పడకండ్ల మాజీ కౌన్సిలర్ సూలం నరసింహులు, బండారు నర సింహుడు యాదవ్, మల్లికార్జున యాదవ్, గురుమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అభంశుభం తెలియని చిన్నారులు అనాధలాయేనే..!!

(మొదటి పేజీ తరువాయి)

అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతని భార్య మహేశ్వరమ్మ (30), ఆమె ఇద్దరు కుమార్తెలు జాహ్నవి (7), హర్షిత(4) తండ్రి క్రిష్ణమూర్తితో నివాసం ఉంటుంది. ఐతే భర్త చనిపోయినప్పటి నుండి ఇంట్లో పెద్ద దిక్కు ఏవరు లేక పోవడంతో మనస్తాపం చెందిన మహేశ్వరమ్మ ఆదివారం ఇంట్లో పిల్లలతో నిద్రిస్తు, 11.30 గంటల సమ యంలో ఇంట్లోకెళ్ళి తలుపు వెసుకోని నిప్పంటించు కోని ఆత్మహత్యకు పాల్పడింది. ఇంట్లో మంటలు వ్యాపించి పెద్ద ఎత్తున శ బ్దం రావడంతో ఇరుగు పొరుగున ఉన్నవారు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన ఎస్ఐ సురేష్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చెరుకున్నారు. ఇంటికి లోపల వైపు నుండి తాళం వేసి ఉండటంతో ఇంటి పై నుండిలోపలికిప్రవేశించి సోఫాలో నిద్రిస్తున్నపిల్లలిద్దరిని. ఆమె తండ్రిని బయటకు తీశారు. ఇంట్లో మంటలు వ్యాపించి దట్టమైన పోగలు అలుము కోవడంతో ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా స్థానికులతో పాటు పోలీసులు లోపలి ప్రవేశించి చూడగా అప్పటికె మహేశ్వరమ్మ మృతి చెందిందని ఎస్ఐ సురేష్ తెలిపారు. ఈ మేరకు వారి బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందనిఎస్ఐ సురేష్ తెలిపారు. ఈ మేరకు వారి బంధువు ఇచ్చిన ఫీర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని మృత దేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్ళగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం వారి బంధువులకు మృత దేహన్ని అప్పగించినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.


అనారోగ్యంతో మృతి చెందిన చిన్నారుల తండ్రి,


నిప్పటించుకోని మృతి చెందిన మహేశ్వరి

## డిజిటల్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌ను ప్రారంభించిన బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలో శ్రీ చైతన్య డిజిటల్ఇంగ్లీషు మీడియం హైస్కూలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం బి.సి ఇందిరమ్మకు ఘనస్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. బి.సి ఇందిరమ్మ మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని అన్నారు.



సూర్య



# అహోబిలంలో ఘనంగా శ్రీ నమ్మాళ్వార్ తిరునక్షత్ర వేడుకలు





అహోబిలం దృశ్యమాలిక

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** శ్రీవైష్ణవ మతంలో అత్యంత గౌరవనీయులైన ఆళ్వార్లలో ఒకరైన నమ్మాళ్వార్ పుట్టిన నక్షత్రం (నమ్మాల్వార్ అవతార తిరున క్షత్రం) సందర్భంగా సోమవారం దిగువ అహో బిలం క్షేత్రంలో వేద పండితులు విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణ లో పీఠంపై శ్రీ నమ్మాళ్వార్ విగ్రహాన్ని, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రహ్లాద వరద స్వామి వార్లను అలంకరించి ప్రధానా ర్చకులు కీడాంబి వేణు గోపాల్ స్వామి ఆధ్వర్యం లో విశేష తిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. శ్రీ మహా విష్ణువు యొక్క పన్నెండు మంది గొప్ప భక్తులలో నమ్మా ళ్వార్ ఒకరని ప్రధాన అర్చకులు వేణుగోపాల స్వామి తెలిపారు. నమ్మా ళ్వార్ వారు తిరువాయి మొలి, తిరు విరుత్తం, తిరువాసిరీయం, పెరియ తిరు సంతతి వంటి ఎన్నో రచనలు శ్రీ వైష్ణవుల తాత్విక మరియు వేదాంత ఆలోచనలకు ఎంతో దోహదం చేశా యని ప్రధాన అర్చకులు వేణుగోపాల్ స్వామి వివరించారు.

# సిఎం విజనరీతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం : మంత్రి టీజీ.భరత్



మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజనరీతోనే రాష్ట్రం అన్ని విధాల ప్రగతిపథంలో పయనిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ యూనిట్ దార్శనికత కార్యాచరణ కార్యాలయాన్ని మంత్రి కమీషనర్ రవీంద్రబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజన్ అనగానే అందరికి చంద్రబాబే గుర్తు వస్తారని చంద్రబాబు రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక విజన్-2020కు శ్రీకారం చుట్టారని దాని ఫలితంగానే హైదరాబాద్ విశ్వనగరంగా ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు. ముందుచూపుతో పనిచేస్తేనే భావితరాలు మంచి ఫలితాలు చూస్తారని, అందులో భాగంగానే విజన్-2047 కార్యక్రమానికి నాంది పలికారని తెలిపారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 5మంది విద్యావంతులతో సాధికార బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వీరు నియోజకవర్గ అభివృద్ధికి కార్యచరణ అమలు కోసం పని చేస్తారని ఫలితంగానే వీరి పనితీరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గతంలో విజయవంతమైన విజన్-2020 తరహా మళ్లీ ఇప్పుడు విజన్-2047కి సిఎం చంద్రబాబు నాంది పలికారన్నారు. అప్పటికి దేశానికి స్వాతంత్ర్యం దశాబ్దకాలం పూర్తి అవుతుందన్నారు. అప్పటికీ రాష్ట్రం, ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెం దాలన్న ఉద్దేశ్యంతో, సమగ్ర ఆలోచనలతో, దార్శనికతతో స్వర్ణాంధ్ర-2047 అమ లు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర యూనిట్‌లుగా విభజిం చి, ప్రత్యేక సాధికార బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. సాధికార బృందాలకు ఒక కార్యాలయం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కార్పొరేటర్ కురుబ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినతులను నాణ్యతతో పరిష్కరించండి



వినతులను స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను నాణ్యతతో వేగవంతంగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్ట విష్ణుచరణ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుంచి ఫార్యదులను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజా వినతులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించడం ద్వారా సంతృప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఇంకా 205మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా జేసీకి అర్జీలు సమర్పించరు.

# ప్రపంచంలో భారత్ నాలుగోస్థానం

**– బిజేపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు**



ప్రధాని మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న బిజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** గడిచిన పదకొండే ళ్లుగా భారతదేశం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని బిజేపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. ప్రపం చంలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారతదేశం నాలుగ వ స్ధానంలో ఉందన్నారు. కేంద్రంలో ప్రధాన మోడీ అధికారాన్ని చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో సోమవారం సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బిజేపి జిల్లా కార్యాలయం వద్ద బిజేపీ శ్రేణులు ప్రధాని మోడి చిత్రపటానికి పాలాభిషే కం చేశారు. అభిరుచి మధు మాట్లాడుతూ కేంద్రంలో 11 సంవత్సరాలుగా సుపరిపాలన అందిస్తున్న ఘనత ప్రధాని మోడీకి దక్కుతుందన్నారు. దేశంలో అవినీతికి అవకాశం లేకుండా పాలన సాగిస్తున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వ ర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం ఎంత తోడ్పాటును అందిస్తుందన్నారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ మంచి ఉదాహరణ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూ.కోట్ల సహాయ అందిస్తుందన్నారు. ము ఖ్య అతిధులుగా హాజరైన బిజేపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెం బర్, మేడా మురళీ మాట్లాడుతూ ప్రపంచంలో భారత్ మరింత మంచి స్ధానానికి చేరుకోవడానికి సమయం మరెంతో దూరంలో లేదన్నారు. నిమ్మకాల సుధాకర్, అధ్యక్షులు రమేష్‌బాబు, కశెట్టి చంద్రశేఖర్, గురుబ్ర హ్మా, మధు, గోపాల్, గోకారి, కిరణ్, ఉపేంద్ర, బాలము ని, బిజేపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వైభవంగా టోపుల ఎల్లమ్మ అమ్మవారి బోనాల పండుగ



**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని యాదరాళ్ళ గ్రామంలో టోపుల ఎల్లమ్మ అమ్మవారి బోనాల పండుగ సోమవారం వైభవంగా ప్రారంభమైనట్లు గ్రామస్తులు, గ్రామపెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఉప్పరి లక్ష్మి, ఉప్పరి కృష్ణ దంపతుల ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా యార్లపాటి విశ్వంశర్మ బృందం మంత్రోచ్చారనల మధ్య చండీ హోమం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అనంతరం రాత్రి భజన పోటీలు నిర్వహించారు. అదేవిధంగా 10వ తేది మంగళవారం ఉదయం వరకు పోటీలు కొనసాగనున్నాయని, అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించడం జరుగుతుందని నిర్వహకులు పేర్కొన్నారు.

# గాలి వాన బీభత్సం



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి తాండ, విద్యా నగర్ సింగరాజు హళ్లి, సుంకేశ్వరి గ్రామాల్లో ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన గాలి, వానలతో భారీ వర్షం కురిసింది. గాలివాన బీభత్సానికి పరమాన్‌దొడ్డి తాండాలో రేకుల షెడ్లతో, ఎస్ఎంకె ఉన్నత పాఠశాలలో రేకుల షెడ్లతో నిర్మించిన తరగతి గదులు నేలమట్టమయ్యాయని పాఠశాల హెచ్ఎం లక్ష్మీకాంతం తెలిపారు. ఈనెల 12న పాఠశాలలు ప్రారంభమవుతా యన్నారు. విద్యార్థులు కూర్చోవడానికి తరగతి గదుల కొరత ఏర్పడుతుందని త్వరగా నిర్మించాలని కోరారు. పేదలు నిర్మించుకున్న రేకుల కొట్టాలు కూలిపోవడంతో పేదలకు ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు తెలిపారు. బాధితులకు పరిహారం చెల్లించాలని గ్రామస్థులు కోరారు.

# ప్రజా ఫిర్యాదుల పై విచారణ జరిపి న్యాయం చేస్తాం

**– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. సోమవారం నగరంలోని కొత్తపేటలో టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 95 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించినఫిర్యాదులన్నింటిపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భాదితుల ఫిర్యాదులలో కొన్ని నా నలుగురు కుమారులు నాకు అన్నం పెట్టకుండ ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు మండలం, నిడ్జూరు గ్రామానికి చెందిన కె సుంకులమ్మ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమం, అన్యాయం

**– వైసిపి నాయకులు తెర్నేకల్ సురేందర్‌రెడ్డి**



మాట్లాడుతున్న తెర్నేకల్ సురేందర్‌రెడ్డి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమం, అన్యాయం అని వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేం దర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కార్యాల యంలో విలేకర్లతో మాట్లా డుతూ 18సం।లుగా అనేక టీవి చానళ్లలో పని చేసిన అనుభవం ఉన్న జర్నలిస్టుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితుడైన కొమ్మినేని శ్రీనివాస రావును రాజకీయ కక్ష్య సాధింపు చర్యలో భాగంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. లైవ్ డిబెట్‌లో కృష్టంరాజు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే కొమ్మినేనిని అరెస్టు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు రాజకీయ లబ్ది కోసమే ఈ ఘటనను వాడుకుంటున్నాడని ఆయన మండిపడ్డారు. చంద్ర బాబు సర్కార్ సాక్షి మీడియాపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఏపిలో పత్రిక స్వేచ్ఛ లేదా మీడియా గొంతు నొక్కడమే చంద్రబాబు లక్ష్యమా అని ఆయన నిలదీశారు. మహిళలపై అఘాయిత్యాలు జరిగినా పట్టించుకోని పోలీసులు కొమ్మినేని విషయంలో ఆగమేఘాలపై స్పందించడం కుట్రలో భాగమేనని పేర్కొన్నారు.